భం గురువాణి



19 నవంబర్, 2026

సంచిక-272

సద్గురువు యొక్క ఆశీర్వాదం లేకపోతే

కొంతమంది అంటూ ఉంటారు, స్వామి మేము నీతిగా నిజాయితీగా బ్రతుకుతున్నాము. మరి మాకు మోక్షము రాదా, మాకు సన్మార్గము దొరకదా? ఎవరికీ అన్యాయం చేయలేదు, మేము ఎప్పుడు అబద్ధం చెప్పలేదు, పరోపకారం చేస్తున్నాము, మరి మాకు మోక్షం రావాలి కదా స్వామి? అని అడుగుతుంటారు. అప్పుడు నేను అంటూ ఉంటాను మీకు సద్గురువు దొరకకపోతే, నిజమైన అటువంటి మహానుభావుడు గురువుగా లభ్యం కాకపోతే ఆ ఉత్తమమైన అటువంటి గుణాలు అయినా అలవరచుకోండి. అలాగే మోక్షం కావాలి అంటే కేవలం నీతి, నిజాయితీ, సత్ప్రవర్తన వంటి ఉత్తమమైన గుణాలు మాత్రమే సరిపోవు. వాటితోపాటు గురువు యొక్క ఆశీర్వాదం తప్పక పొందాలి.

దీనికి ఒక చిన్న ఉదాహరణ చూడండి. ఒక పోస్టు కవర్ తీసుకుని ఇందులో విషయం అంతా రాసి దాని పైన అడ్రస్, పిన్ కోడ్ తో సహా రాసిపెట్టి పోస్ట్ బాక్స్ లోనే వేశారు అనుకుందాం. దానికి విలువ ఉందా అంటే లేదు. ఎందుకు లేదు అంటే దానికి కావలసినటువంటి స్టాంప్ అతికించలేదు లేదు కనుక దానికి తగిన స్టాంపు అంటిస్తేనే ఆ కవర్ కు విలువ వస్తుంది. అంతేనా అక్కడికి అయిపోయిందా అంటే కాలేదు. దానిని తీసుకొని పోస్ట్ మాన్ దాని పైన ముద్ర వేయాలి, అప్పుడు మాత్రమే అది చలామణి అవుతుంది. అదే రీతిగా నీతి, నిజాయితీ, సత్ప్రవర్తన, అహింస, సత్యము మొదలగు గుణాలు మీలో ఉంటే చాలదు. ఆ పోస్టు కవర్ మీద ఉండవలసిన స్టాంప్ మరియు ముద్ర కావలసిన రీతిగా మహానుభావుల యొక్క, సద్గురువుల యొక్క ఆశీర్వాదం పొందితేనే మీకు మోక్షం లభిస్తుంది.

కనుక శిష్య భక్తాదులరా మీరు అందరూ కూడా ఒక సద్గురువును ఆశ్రయించి మోక్ష ప్రాప్తిని పొందగలరని ఆశిస్తూ ఆశీర్వదిస్తున్నాను.